# మహిళా సంఘాలు అభివృద్దే లక్ష్యంగా శిక్షణా కార్యక్రమం





**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 15**

మండల కేంద్రంలోని సి ఎస్ పురం డిఆర్డిఏ కార్యాలయంలో శుక్రవారం వార్షిక యాక్షన్ ప్రణాళిక (ఏఏపీ-1)పై విస్తృత స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపు, సుస్థిర జీవనోపాధుల సాధన లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి కెనడా బ్యాంక్ చీఫ్ మేనేజర్ సుబ్బారెడ్డి, బ్యాంక్ మేనేజర్ సతీష్, స్త్రీనిధి మేనేజర్ ధరణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలులో వార్షిక యాక్షన్ ప్రణాళిక కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, సామాజిక భద్రత వంటి అంశాల్లో అవగాహన పెరగడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అలాగే కుటుంబాల ఆదాయ వనరుల పెంపు, ఆస్తుల సృష్టి, ప్రవర్తనలో మార్పు, సుస్థిర జీవనోపాధుల కల్పన, సామర్థ్యాల పెంపు వంటి అంశాలపై సవివరంగా శిక్షణ ఇచ్చారు.ప్రత్యేకంగా ఎస్ హెచ్ జి సభ్యులకు సంబంధించిన నిధుల వినియోగం, బ్యాంకు లావాదేవీల నిర్వహణ, ఏసీఎల్పి వార్షిక క్రెడిట్ లైవ్లీహుడ్ ప్లాన్ అమలు విధానం, విఓఏ లాగిన్ నిధుల బదలాయింపు ప్రక్రియపై అవగాహన కల్పించారు. గ్రామ సంఘాలు కార్యకలాపాలు పారదర్శకంగా సాగేందుకు సాంకేతిక పరిజ్ఞానం వినియోగం అవసరమని సూచించారు శిక్షణ కార్యక్రమంలో వెలుగు సీసీలు మొదటిరోజు గ్రామ సంఘాలకు శిక్షణ ద్వారా కొత్త విషయాలు తెలియపరిచారు శిక్షణ కార్యక్రమం నకు కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ సుబ్బారెడ్డి, మేనేజర్ సతీష్, స్త్రీనిధి మేనేజర్ ధరణి, వెలుగు సీసీలు టి కాశయ్య, ఐ మస్తాన్ రెడ్డి, యం వి నారాయణమ్మ, అకౌంటెంట్ ఎస్.సువార్తమ్మ , గ్రామ సంఘం ఓబి మరియు ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే ఉగ్ర ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**బొల్లా నరసింహారావు**

**పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు**



**పామూరు, పెన్ పవర్,మే15.**

జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం, కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లా నరసింహారావు తెలిపారు. కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్ లో ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వైద్య శిబిరంకు హాజరు అయ్యేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు, వోటర్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు జెరాక్స్ తో పాటు కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్ తీసుకొని రావాలని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని కంటి సంబంధిత రోగులు సద్వినియోగం చేసుకోవాలని బొల్లా నరసింహారావు కోరారు.

## కొలుపుల కార్యక్రమంలో పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి గారు



**గిద్దలూరు పెన్ పవర్ మే 14**

బెస్తవారిపేట మండలం అక్కపల్లి గ్రామంలో ఎంపీటీసీ చిలకల బాలరంగారెడ్డి నివాసంలో కొలుపుల కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి హాజరై వారితో సరదాగా గడిపారు.ఈ కార్యక్రమంలో నర్రా బసిరెడ్డి,నర్రా సత్యనారాయణరెడ్డి,భూపతి రెడ్డి,బాలకృష్ణ రెడ్డి,చెరుకుపల్లి గురువయ్య,రామచంద్రరెడ్డి మరియు పిడతల అభిమానులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడుగా పివి కృష్ణారావు

**మార్కాపురం పెన్ పవర్ మే15**

మార్కాపురం బిజెపి జిల్లా అధ్యక్షుడిగా పివి కృష్ణారావును నియమిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ అధికారికంగా ప్రకటించారు. జిల్లా నుండి ఎంతోమంది జిల్లా అధ్యక్ష పదవి కోసం పోటీ చేసినప్పటికీ అధిష్టానం మాత్రం పివి కృష్ణారావుకే జిల్లా అధ్యక్ష పదవి ప్రకటించడంతో పలువురు బిజెపి నాయకులు శ్యాలువ, పూలమాలల తో సత్కరించి అభినందనలు తెలిపారు. 1990 సంవత్సరం నుండి 95 సంవత్సరంలో ఏబీవీపీలో పనిచేసి 95 నుండి 2001 వరకు బిజెపి యువ మోర్చా పట్టణ అధ్యక్షునిగా మరియు జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు పివి కృష్ణారావు. అదేవిధంగా 2001 నుండి 2004 వరకు మార్కాపురం పట్టణ అధ్యక్షులుగా చేశారు. 2004 నుండి 2008 వరకు ప్రకాశం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా కూడా చేశారు. 2008 నుంచి 2011 వరకు అసెంబ్లీ బిజెపి ఇన్చార్జిగా కొనసాగారు. 2014 నుండి 18 వరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా 2018 నుండి 2026 వరకు అసెంబ్లీ ఇన్చార్జిగా కొనసాగుతూ గుర్తింపు పొందిన పివి కృష్ణారావుకు నేడు అధిష్టానం మార్కాపురం జిల్లా అధ్యక్షునిగా ప్రకటించడం హర్షనీయమని పలువురు హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర అధ్యక్షులు నాకు ఈ బాధ్యతను అప్పగించినందున బాధ్యతాయుతంగా జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి



కృషి చేస్తానని ప్రతి కార్యకర్తను కలుపుకొని పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లే దిశగా పయనిస్తానని పివి కృష్ణారావు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు మరియు సంబంధిత పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శాతరాజు పల్లి ప్రవీణ్, కె నాగరాజు, రామకృష్ణ, గుమ్మ రాఘవేంద్ర, జీవి రెడ్డి, బత్తుల పాలంకయ, పాటు పలువురు నాయకులు కార్యకర్తలు, కృష్ణారావుకు అభినందనలు తెలిపారు.

## నీటి వృథాను అరికట్టేందుకే జలధార పనులు



**పీసీపల్లి,పెన్ పవర్ మే 15**

స్థానిక పీసీ పల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన జలధార పనులపై ఎంపీడీఓ జివి కృష్ణారావు ఉపాధి కూలీలకు అవగాహన కల్పించారు. చెరువులు, కుంటలు శుభ్రంచేసి రానున్న వర్షాకాలంలో నీరు వృథా కాకుండా చేయాలని ఆయన కోరారు. పనులు నాణ్యంగా అందరికీ ఉపయో గపడేలా ఉండాలని కూలీలకు సూచనలిచ్చారు. స్వచ్ఛ పద కార్యక్రమంపై అవగాహన కల్పించారు.

## ఉపాధి హామీ పథకంలో పాత చట్టాన్ని కొనసాగించాలి

### కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించాలి : సీపీఐ డిమాండ్



**పుల్లల చెరువు, పెన్ పవర్, మే 15**

గ్రామీణ పేదల జీవనాధారంగా కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే చర్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని సీపీఐ మండల కార్యదర్శి జి.వి. గురునాథం డిమాండ్ చేశారు. ఉపాధి కూలీల హక్కులను దెబ్బతీసే విధంగా తీసుకొస్తున్న విబిజి - రామ్ - జి చట్టాన్ని రద్దు చేసి, ఇప్పటివరకు అమల్లో ఉన్న పాత ఉపాధి హామీ చట్టాన్నే కొనసాగించాలని ఆయన కోరారు.శుక్రవారం పుల్లల చెరువు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి, ఎంపీడీవో మరియదాసుకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జి.వి. గురునాథం మాట్లాడుతూ, దేశంలోని కోట్లాది గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తూ, ఆకలి కష్టాల నుంచి రక్షిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన అండగా నిలుస్తోందన్నారు.అయితే కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి పేరు మార్పులు చేయడం మాత్రమే కాకుండా, అసలు చట్టంలోని హామీలను కూడా బలహీనపరిచే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని జి జి రామ్ జి పేరుతో మార్చడం ద్వారా గ్రామీణ కార్మికుల భావోద్వేగాలను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. పేద ప్రజల కోసం రూపొందించిన ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో నిధులు తగ్గించడం, పనిదినాలు కుదించడం, సాంకేతిక నిబంధనల పేరుతో కూలీలను ఇబ్బందులకు గురి చేయడం జరుగుతోందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పథకం ఎంతో అవసరమని, రైతు కూలీలు, నిరుపేద కుటుంబాలు ఈ పథకంపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని పేర్కొన్నారు. కూలీలు కష్టపడి పనిచేసిన తర్వాత కూడా వారాలకు వారాలు వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేసి, కూలీలకు సకాలంలో చెల్లింపులు జరగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పని కోరిన ప్రతి కుటుంబానికి చట్టబద్ధంగా 100 రోజుల ఉపాధి కల్పించాలని, కూలీల హాజరు నమోదు, ఫోటో అప్‌లోడ్, సాంకేతిక ప్రక్రియల పేరుతో జరుగుతున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. గ్రామీణ పేదల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పూర్ణకంటి తిరుమలయ్య, దేశవత్తు మంత్రుల నాయక్, పార్టీ నాయకులు, ఉపాధి కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాలికలకు కిషోర్ వికాసం పై అవగాహన కల్పించిన

### సీడీపీవో సరోజిని,ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, ఎంఇఓ కోటిరెడ్డి



**పామూరు, పెన్ పవర్, మే15**

కిశోరి వికాసం 2026 వేసవి సెలవుల మండలస్థాయి శిక్షణా కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్లు గోళ్ళ పద్మజ, ఎస్ వి ఎస్ పార్వతి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. కౌమార బాల బాలికలను ఉద్దేశించి విద్య ఆవశ్యకతపై సిడిపిఓ సరోజిని, ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, ఎంఈఓ కోటిరెడ్డి లు మాట్లాడుతూ విద్య మానవ జీవితంలో అత్యంత కీలకమైన అంశమని, వ్యక్తిగత వికాసానికి, సమాజ అభివృద్ధికి ,సృజనాత్మకు మరియు మంచి నడవడికకు, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి, దేశ ప్రగతికి విద్య అత్యంత ఆవశ్యకమని అన్నారు. బాల బాలికలందరూ పాఠశాల విద్యను అభ్యసించాలని, బాల్యవివాహాలను నిర్మూలించాలని వారు అన్నారు. బాల్యవివాహ నిరోధక చట్టం, పోషకాహారం, ఆరోగ్యం పరిశుభ్రత, పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి సేవాసంస్థ అద్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, మండల పొదుపు మహిళా అధ్యక్షురాలు సుబ్బమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు నాగవాణి, కృష్ణవేణి, గద్దె అనిత, ఎ అమల, షేక్.రమిజాబి, పార్వతి, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## కేసనపల్లి జక్రయ్య కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన

### మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, ఎంపీటీసీ. పోలినేని శ్రీనివాసులు

**పామూరు, పెన్ పవర్, మే15**

మండలంలోని బోట్లగూడూరు పంచాయతీలో ఎస్.సి. కాలనీ చెందిన కేసనపల్లి జక్రయ్య టీబీ వ్యాధితో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, ఎంపీటీసీ. పోలినేని శ్రీనివాసులు వైసిపి నాయకులతో శుక్రవారం కలిసి వారి కుటుంబాన్ని ఓదార్చారు. బోట్లగూడూరు లో ఒక్క మంచి నాయకుడిని కోలుపోయాము అని బాధపడ్డారు వారి భార్య సంతోషమ్మ కుమారులు యెబియెలు, మోసే లని పరమర్శించి ఓదార్చి వారి కుటుంబానికి పామూరు మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి రూ. 10.000/- (పదివేలు రూపాయలు) బోట్లగూడూరు ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు 5.000/- (ఐదువేలు రూపాయలు ) ఆర్థిక సాయం అందజేసి వాటి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. వారితో పాటు కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయ భాస్కర్ రెడ్డి, అంబటి కొండారెడ్డి, పొలినేని చిన్నశ్రీను, శ్రీ రామ్ శ్రీనివాసులు, కోట వెంకటకృష్ణ రెడ్డి,ఆవుల రామకృష్ణ, యరసింగు రమేష్ , కేసనపల్లి బెన్ని, కేసనపల్లి లాజర్, కేసనపల్లి ఇమ్మనియలు, రొద్ద బాబు, కేసనపల్లి ఇశ్రాయిల్, కేసనపల్లి లాబాన్, కేసనపల్లి ప్రసాద్, కేసనపల్లి నాగార్జున, ఓరుపల్లి రమేష్ ,ఒరుపల్లి లాజర్ ,గుంజి రవీంద్ర ,గుంజి మహా లక్ష్మయ్య, యరసింగు రమేష్, తలుపుల మధు కిరణ్, నలబోతుల హరీష్ ,నలబోతుల వినోద్, పొలినేని మల్లి ఖార్జున, పాస్టర్ చిట్టి బాబు ఉన్నారు.



## 17న విజయవాడలో బీసీల మేధో మదన సదస్సును జయప్రదం చేయాలి -జాడి శ్వేత

**గిద్దలూరు పెన్ పవర్ మే 14**

బీసీల ప్రధాన డిమాండ్ల సాధన లక్ష్యంగా మే 17వ తేదీ ఆదివారం విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద ఉన్న లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్లో వివిధ బీసీ కుల సంఘ నాయకులు, ఉద్యోగులు, మేధావులతో మేధోమధన సదస్సు జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ మహిళా ప్రధాన కార్యదర్శి జాడి శ్వేత అన్నారు. ఈ సదస్సులో ప్రధానంగా వెనుకబడిన కులాలకు న్యాయం జరిగేలా చూడటానికి రోహిణి కమిషన్ నివేదికను బహిర్గతం చేయాలని, జన గణనలో కుల జనగణన చేపట్టాలని, ఎన్ డి ఏ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్ కల్పించడం, బీసీ రక్షణ చట్టాన్ని తీసుకురావడం, 50 ఏళ్ళు పైబడిన బీసీలకు పింఛను సౌకర్యాలను అమలు చేయడం, బిసి ఉద్యోగస్తుల పిల్లలకు శాపంగా మారిన క్రీమీలేయర్ విధానాన్ని తీసివేయాలని, సుప్రీంకోర్టు విధించిన 50శాతం రిజర్వేషన్ పరిమితి అగ్రవర్ణాలకు ఈ డబ్ల్యూ ఎస్ ద్వారా 10శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా 60శాతం అయినది సుప్రీంకోర్టు విధించిన సీలింగ్ పరిమితి దాటినది బిసి జనాభాకు కూడా ఆ పరిమితిని



తీసివేసి జనాభా దామాషా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని తదితర అంశాలపై చర్చించడానికి ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు అధ్యక్షతన జరుగుతున్న సదస్సుకు బీసీ సోదరులు అందరూ తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాడి శ్వేత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీ.సి. సంఘ సీనియర్ నాయకులు ఓ.వెంకటయ్య యాదవ్, బి.సి.సంఘ గిద్దలూరు మండల అధ్యక్షుడు అద్దంకి. మధుసూధనరావు , వర్రా. భూపాల్, బాల చెన్నయ్య, బాలయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలు తగ్గించాలి

### - సిపిఐ, ఏఐటీయూసీ, కాంగ్రెస్

**మార్కాపురం పెన్ పవర్ మే15**

కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ఏఐటీయూసీ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం పూల సుబ్బయ్య భవనం నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఆర్డీఓ కార్యాలయం వరకు సాగింది. అనంతరం ఆర్డీఓ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, సిపిఐ సీనియర్ నాయకులు అదే నాసరయ్య, షేక్ ఖాసిం, తదితర సిపిఐ, ఏఐటీయూసీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ,సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితి వచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో రవాణా ఖర్చులు పెరిగి అన్ని నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. వెంటనే ధరలు తగ్గించాలి అని డిమాండ్ చేశారు.



## జరుగుమల్లి ఎస్ఐగా పి.భాగ్యరాజు

**జరుగుమల్లి పెన్ పవర్ మే 15**



జరుగుమల్లి ఎస్ఐగా పి, భాగ్యరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఎస్ఐ భాగ్యరాజు మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని అమలు చేస్తానని శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యత ఇస్తానని అసాంఘిక కార్యకలపాలపై ఉక్కు పాదం మోపుతాననిఅన్నారు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు మార్గదర్శకం సీఐ శ్రీహరి పర్యవేక్షణలో మండల ప్రజలకు ఉత్తమ సేవలందిస్తానని అన్నారు, ఈ సందర్భంగా పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద గోగులపల్లిలో యువకుడి హత్య కలకలం



**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 15**

మండలంలోని పెద్ద గోగులపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మిరియం వెంకటేశ్వర్లు కుమారుడు బాబును గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసిన ఘటన శుక్రవారం గ్రామంలో కలకలం రేపింది ఈ ఘటనలో మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయినట్టు సమాచారం స్థానికుల సమాచారం మేరకు పెద్దగోగులపల్లి గ్రామ పరిసరాల్లో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తుంది గాయపడిన వ్యక్తి ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సిఉంది.

## కోడి పందెం రాయుళ్లు అరెస్ట్




**పామూరు, పెన్ పవర్ మే15**

మండలంలోని మోట్రావులపాడు గ్రామం శివారులో కోడి పందెం ఆడుతున్నా సమాచారం పామూరు ఎస్.ఐ. కే. అనూక్ తన సిబ్బందితో శుక్రవారం మోట్రావులపాడు గ్రామం శివారులో ఆకస్మిత తనిఖీ నిర్వహించి రహస్యంగా కోడి పందెం రాయులను ఇద్దరు వ్యక్తులను పట్టుకొని వాది దగ్గర నుండి రూ.5.200 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన తేలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. కే అనూక్ మాట్లాడుతూ కోడిపందెం , పేకాట, క్రికెట్ బెట్టింగులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్.ఐ. కే అనూక్ హెచ్చరించారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ ప్రసాద్, మోడీ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పొదిలిలో బ్యాంకుల భద్రతలను పరిశీలించిన ఎస్ ఐ రాజేష్

**పొదిలి, పెన్ పవర్, మే 14**

పొదిలిలో బ్యాంకుల భద్రతలను పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ పరిశీలించారు. శుక్రవారం నాడు పట్టణంలోని స్టేట్ బ్యాంక్, కెనరా బ్యాంక్ తో పాటు పలు బ్యాంకులను ఎస్ ఐ రాజేష్ పరిశీలించి, అవసరమైన సలహాలు సూచనలు అందించారు. ప్రధానంగా బ్యాంకుల వద్ద సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, ఏదైనా అనుమానస్పద సంఘటనలు జరిగిన, అనుమానాస్పదమైన వ్యక్తులు సంచరిస్తున్న వెంటనే తమకు సమాచారం అందించాలని ఎస్ ఐ రాజేష్ కోరారు. బ్యాంకుల వద్ద భద్రతాపరమైన విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఐ రాజేష్ సూచించారు.



# గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం -డాక్టర్ మల్లికార్జున రెడ్డి

**సి ఎస్ పురం, పెన్ పవర్ మే 15**

మండలంలోని గణేశునిపల్లి గ్రామంలో శుక్రవారం మల్లికార్జున రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో 23వ ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ను నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి సుమారు 200 మందికి పైగా రోగులు హాజరై వైద్య సేవలను పొందారు. ముఖ్యంగా మోకాళ్ల నొప్పులు, కీళ్ల వ్యాధులు, నరాల సమస్యలతో బాధపడుతున్న రోగులను హాస్పిటల్ అధినేత, ప్రముఖ వైద్యులు డాక్టర్ మల్లికార్జున రెడ్డి స్వయంగా పరీక్షించి అవసరమైన సూచనలు అందించారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద ప్రజలకు నాణ్యమైన, అత్యాధునిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఉచిత మెడికల్ క్యాంప్ లు నిర్వహిస్తున్నామని, ఇ ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ఇప్పటికే పలు ప్రాంతాలలో 23 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామని , మరిన్ని గ్రామాలలో విస్తరించి ఉచిత వైద్య శిబిరాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మారుమూల గ్రామమైన గణేశునిపల్లిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం







అభినందనీయమన్నారు. పేద ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసిన డాక్టర్ మల్లికార్జున రెడ్డిని గ్రామస్తులు శాలువా తో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది షేక్ రజాక్, డాక్టర్ వి రాజశేఖర్, ఇమ్రాన్, ఎం శ్రీనివాసులు, ఎ తిరుమలయ్య, పి నారాయణ, చలమయ్య, యన్ తిరుపతయ్య, శ్రీరాములు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రత్యేక దృష్టి కొరవడిన రాత్రి గస్తీ బీట్ ల ప్రక్షాళన రాత్రి దొంగతనాల పై నిఘా

**బెట్టింగ్ కి కేంద్రంగా సింగరాయకొండ వైపు అందరి దృష్టి.**


**దొంగతనాలు, పాత నేరస్తుల పై కొరవడిన నిఘా -చాపకింద నీరులా వ్యాపిస్తున్న వ్యభిచారం.**

**టాస్క్ ఫోర్స్ బృందం దాడులు చేస్తున్నా స్థానికంగా కనిపించని ప్రాధాన్యత.**

**సిబ్బంది, ప్రజల సహకారం తో నేర రహిత పోలీస్ స్టేషన్ గా తీర్చి దిద్దేందుకు చర్యలు చేపట్టాలి**

**నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై చర్యలు చేపట్టాలని కోరుకున్న ప్రజలు**

**సింగరాయకొండ(జరుగుమల్లి) పెన్ పవర్ మే 15**



జాతీయ రహదారి 16 పై ఉన్న రైల్వే కూడలి గ్రామం సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంటున్న నేరాల నియంత్రణ,అదుపు, నేరస్తుల పై నిఘా వేసవి కాలం అనువుగా తీసుకుని జరిగే రాత్రి దొంగతనాల నివారణ కి పోలీస్ లు ప్రత్యేక దృష్టి పెట్టాల్సి ఉంది. దానిలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో గత సంవత్సర కాలంలో జరిగిన దొంగతనాలు, దొంగతనం జరిగిన తీరు, కారకులైన దొంగలు, సొత్తు రికవరీల పై సమీక్ష చేసి ఈ వేసవిలో రాత్రి దొంగతనాల పై ప్రత్యేక నిఘా లో భాగంగా పోలీస్ బీట్ల ప్రక్షాళన,స్వయం పర్యవేక్షణ చేపట్టాల్సిన అవసరం ఉంది. నేరాలు పెరిగి పోవడానికి క్రికెట్ బెట్టింగ్ రాయుళ్ళు ఏకంగా సింగరాయకొండ వైపు దృష్టి పెట్టి కార్యకలాపాలు ముమ్మరం చేశారని జరుగుచున్న చర్చకి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఏవిధమైన చెక్ పెడతారో వేచి చూడాలని ప్రజలు గుసగుసలాడు కొంటున్నారు.నేరాల నియంత్రణ లో భాగంగా పాత నేరస్తుల, పగటి రాత్రి దొంగతనాలకు పాల్పడే నేరస్తులు, కోర్టుకు హాజరై తిరిగి వెళ్లే వారి పై తగిన నిఘా లేకపోవడం తో నేరాలు జరిగినా నేరస్తులను గుర్తించడం, నేర విధానాన్ని బట్టి నేరస్తుల వేట దొంగతనానికి గురయిన సొత్తు రికవరీల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. ఇది ఇలా ఉండగా గతంలో మినీ ముంబాయి గా పేరున్న ఈ ప్రాంతంలో సంచార వ్యభిచారం చాపకింద నీరు గా ప్రవహిస్తుంది. పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్ టి సి బస్టాండ్ ప్రాంతం, కందుకూరు రోడ్డు, రైల్వే స్టేషన్ సమీపం లో చాపకింద నీరులా ఏర్పాటు చేసుకున్న మహిళలు, యువతులతో జరుగుచున్న చాపకింద నీరులా వ్యాపిస్తున్న వ్యభిచారం నివాస ప్రాంతాల్లో ప్రజలకు తలనొప్పిగా మారింది. రైల్వే స్టేషన్ కూడలి గ్రామం, జాతీయ రహదారి గ్రామం కావడం తో నేరస్తులు ఇక్కడి కి చేసుకుని అద్దె ఇళ్లు, లాడ్జ్ లను కేంద్రంగా ఏర్పాటు చేసుకుంటున్నారని ఒంగోలు శ్రీరామ్ లాడ్జి తరహా సంఘటనలకు ఆస్కారం లేకుండా లాడ్జి ల పై నిఘా పెంచాల్సిన అవసరం ఉంది. జిల్లా కేంద్రం నుండి టాస్క్ ఫోర్స్ బృందం ఇక్కడికి వచ్చి జూదం, మాదక ద్రవ్యాల చెలామణి నియంత్రణ అరికట్టే పరిస్థితి రావడం అవమానకరంగా ఉందని ప్రజలు భావిస్తున్నారు. సిబ్బంది తో సమన్వయం, ప్రత్యేక నిఘా వ్యవస్థ,ప్రజా పోలీసింగ్, సి సి కెమెరాల ఏర్పాటు నిర్వహణ,ప్రజల సహకారం, క్షేత్ర స్థాయిలో పోలీస్ పై ప్రజలలో విశ్వాసాన్ని కల్పించేందుకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై లేళ్ల సుధీర్ కుమార్ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కిషోరి వికాసం వేసవి సెలవుల శిక్షణా



**దొనకొండ మే 15 పెన్ పవర్**

మండలంలో కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఈ ప్రాజెక్టు పరిధిలోని దొనకొండ మండలం దొనకొండ సెక్టార్ రుద్ర సముద్రం సచివాలయం పరిధిలోని అంగన్వాడి సెంటర్ల నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది కార్యక్రమంలో భాగంగా కిషోరిబాలికలకు లైంగిక ప్రత్యుత్పత్తి ఆరోగ్యం నా అవసరాలు మరియు మన సవాళ్లు గురించి తెలియజేయడం జరిగినది ప్రతి బాలికకు జీవించే హక్కు మరియు అభివృద్ధి చెందే హక్కు మంచి విద్య పొందే హక్కు ఉంది అని తెలియజేయడం జరిగినది ఆరోగ్యకరమైన ఆహారం పరిశుభ్రత అవసరం భద్రతా మరియు రక్షణ ప్రతి బాలికకు అవసరం ఎంతమంది బాలికలు ఆర్థిక పరిస్థితుల ప్రభావం వల్ల చదువు మానేయడం జరుగుతుంది ఈ బాలికకు విద్యకొనసాగించే హక్కు ఉంది అలాగే ప్రతి బాలిక భావాలు మరియు అభిప్రాయాలు చెప్పగలగాలి ధైర్యంగా మాట్లాడే అలవాటు పెంపొందించాలి ఒక్క అడుగుముందుకు వేస్తే పెద్ద మార్పు ప్రారంభం అవుతుంది అలాగే చిన్న వయసులో చేసుకోవడం వల్ల గర్భధారణ నీ బిడ్డకు సంభవించే అవకాశం ఉంది లేదా నిండకుండా సోమయ్య అవకాశం ఉంది అలాగే లైంగిక ప్రత్యుత్పత్తి ఆరోగ్యం గురించి తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమమునకు రాధాకృష్ణమూర్తి బాబు రామాంజనేయులు ఆశ ఎం రవి తేజ అంగన్వాడి వర్కర్ ఈ కార్యక్రమమునకు డివై ఎంపీడీవో రాధాకృష్ణమూర్తి పంచాయతీ సెక్రెటరీబాబు ఎస్ కె వి రామాంజనేయులు ఆశ ఎం.రవి తేజ వి ఏ ఏ అంగన్వాడి వర్కర్ జి లలితమ్మ స్వప్న ఆయా హాజరైనారు.

# బాలికలు మానసిక ధైర్యంతో ముందుకు సాగాలి...



**పుల్లల చెరువు పెన్ పవర్ మే 15**

పుల్లల చెరువు మండలంలోని పెద్ద పి ఆర్సీ తండా అంగన్‌వాడి కేంద్రంలో కిషోర్ వికాసం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కె.వి. సుబ్బమ్మ మాట్లాడుతూ సమాజంలో బాలికలు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.బాలికల సమగ్ర అభివృద్ధి, ఆరోగ్యం, విద్య, భద్రత, నాయకత్వ లక్షణాల పెంపుదల లక్ష్యంగా పనిచేయాలని తెలియజేసారు. ప్రతి బాలికకు జీవించే హక్కుతో పాటు తన భావాలు, అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచే అవకాశం ఉండాలని అన్నారు.కిషోర్ వికాసం వంటి కార్యక్రమాలు బాలికల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు నాయకత్వ లక్షణాలను వెలికి తీసేందుకు దోహదపడతాయని తెలిపారు.అలాగే యౌవన దశలో బాలికలు ఎదుర్కొనే శారీరక, మానసిక, సామాజిక సవాళ్లపై అవగాహన కలిగి ఉండటం ఎంతో ముఖ్యమని చెప్పారు. విద్యతో పాటు ఆరోగ్యం, పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, భద్రత అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. చిన్న వయస్సులోనే సరైన మార్గదర్శనం లభిస్తే బాలికలు ఉన్నత లక్ష్యాలను సాధించగలరని అభిప్రాయపడ్డారు.హోమియోపతి వైద్యుడు డాక్టర్ డి. యాకోబు మాట్లాడుతూ బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.యౌవన దశలో వచ్చే మార్పులను భయపడకుండా అర్థం చేసుకుని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని తెలిపారు.మానసిక ధైర్యం, సానుకూల ఆలోచనలు, క్రమశిక్షణతో ముందుకు సాగితే జీవితంలో మంచి అవకాశాలు సాధించవచ్చన్నారు.బాలికల హక్కులు, విద్య ప్రాధాన్యత, బాల్య వివాహాల నివారణ, ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు రాజేశ్వరి, శంకరి బాయి, ఆశా కార్యకర్తలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## సీయోను ప్రార్ధన మందిరానికి గంగసాని విరాళం



**పామూరు, పెన్ పవర్, మే15**

మండలం లోని మీరాపురం గ్రామంలోని సీయోను ప్రార్ధన మందిరం 3వ వార్షికోత్సవ కూడికల సందర్భంగా వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి రూ.10,000 ప్రార్ధన మందిర కమిటీ సభ్యులు శుక్రవారం విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో యడవల్లి అబ్రహం, మాజీ సర్పంచ్ డొక్కా యాకోబు తదితరులు పాల్గొన్నారు.

